గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ ఎం.ఎస్. రామచంద్ర రావు

మరియు

గౌరవ న్యాయమూర్తి శ్రీ ఎస్.వి.భట్

రిట్ పిటిషన్ నెంబరు.8/2015

**ఉత్తర్వు**: *(గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఎం.ఎస్.రామచంద్ర రావు ద్వారావెలువరించబడినది)*

విద్యావంతుడైన పిటిషనరు తరపు న్యాయవాది, ప్రతివాదులు నెం.1 మరియు 2ల యొక్క ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది శ్రీ శరత్ కుమారుల వాదనలు విన్నాము, మూడవ ప్రతివాది, తన కుమార్తె వెన్నల రెడ్డితో పాటు వ్యక్తి గతంగా హాజరైనారు.

మూడవ ప్రతివాది మరియు పిటిషనరు యొక్క కుమార్తెను ప్రవేశ పెట్టవలెనని రెండవ *ప్రతివాదిని ఆదేశించవలెనని* కోరుతూ పిటిషనరు హేబియస్ కార్పస్ రిట్ పిటిషను దాఖలు చేసెను. మూడవ ప్రతివాది తన భార్యయనియు; మరియు ఆమె తల్లి దండ్రులచే చట్టవ్యతిరేకంగా నిర్బంధించి నారనియు; మూడవ ప్రతివాదిని, మరియు వారి బిడ్డను విడుదల చేయమను పిటిషనరు కోరికను మూడవ ప్రతివాది తల్లిదండ్రులు అంగీకరించలేదనియు, పిటిషనరు వాదన చేసెను. పిటిషనరు భార్యను మరియు బిడ్డను పంపుటకు ముందు, పిటిషనరు తన ఆస్థిని వదులుకోవలెనను షరతును, మూడవ ప్రతివాది తల్లి దండ్రులు బలవంతపర్చుచున్నారని కూడా ఆరోపించబడినది.

మూడవ ప్రతివాది మరియు పిటిషనరు యొక్క బిడ్డ, వ్యక్తిగతంగా ఈ కోర్టు సమక్షంలో హాజరైనారు. ఆమె తన ఇష్ట పూర్వకంగానే తన తల్లి తండ్రులతో వెళ్లినట్లు, మూడవ ప్రతివాది పేర్కొనెను. మరియు, పిటిషన్ను బలపర్చుటకు వేసిన ప్రమాణ పత్రంలో పిటిషనరు చేసిన ఆరోపణలను ఆమె తిరస్కరించెను.

తన తల్లి దండ్రులతో ఇష్ట పూర్వకంగానే వెళ్ళినట్లుగా మూడవ ప్రతివాది పేర్కొనుట వలన, ఈ రిట్ పిటిషన్ లో పిటిషనరుకు ఎటువంటి ఉపశమనం అనుమతించబడదు.

ఆ ప్రకారంగా, రిట్ పిటిషన్ కొట్టి వేయబడినది. ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేవు. ఇతర పిటిషన్లు ఏవైనా మిగిలి ఉన్నట్లైతే అవి ముగించబడినవి.

__ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ __

ఎంఎస్ రామచంద్రరావు, న్యాయమూర్తి

_______________

ఎస్. వి. భట్, న్యాయమూర్తి

13, జనవరి,2015